## ధరణి తీసేస్తే రైతులు మునుగుడే..

కృష్ణకాలనీ, నవంబర్ 24 : ధరణితో రైతులు కంటి నిండా నిద్రపోతున్నరు. అది తీసేస్తే పైరవీకారులు రాజ్యమేలుతరు. దీంతో రైతులు నిండా మునుగుతరు. ధరణితో దళారుల లంచాలకు చెక్‌పడింది. పట్వారీ వ్యవస్థలో డబ్బులకు ఆశపడి దొంగ రిజిస్ట్రేషన్లు చేసేది. ధరణిని కాంగ్రెసోళ్లు బంగాళాఖాతంలో కలుపాలనడం సిగ్గు చేటు. ధరణితో ఒకేసారి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ జరిగి అప్పుడే కొన్నవారి పేరు మీద భూమి నమోదైతాంది. ఒకవేళ ధరణిని మారిస్తే రైతులు నెలకొక్కసారి మీ సేవకు పోయి భూమి ఉన్నదా? లేదా? అని చూసుకోవాల్సి వస్తది. సీఎం కేసీఆర్ సార్ పుణ్యమా అని ధరణతో రికార్డుల్లో అవకతవకలు లేకుండా చేస్తున్నారు.



**- నంగావత్ లక్ష్మణ్‌నాయక్, రైతు, పెద్దకుంటపల్లి, భూపాలపల్లి.**

## కరెంట్ కష్టాలు మళ్ల రావద్దు..



టేకుమట్ల, నవంబర్ 24: కాంగ్రెస్ పాలనలో ఎదురైన కరెంట్ కష్టాలు మళ్ల రైతులకు రావద్దు. ఆ గోస తలుచుకుంటె బాధేస్తది. కరెంట్ ఎప్పుడస్తదో తెల్వదు. లోవోల్టేజ్‌తోటి మోటర్లు కాలేటియి. ఇప్పుడు కరెంట్ 24 గంటలు ఉంటాంది. మోటర్లు కాలుడు లేదు. రైతులకు అలిష్ట లేదు. అల్కగ నీళ్లు పెట్టి పంటలు పండిత్తానం. గసొంటిది ఎవరో 3 గంటల కరెంట్ సాలు అంటుండ్రని తెలిసింది. 3 గంటలు ఇత్తె ఎన్ని గుంటలు పారుతది. ఎవుసం తెల్వనోళ్లు ఏదేదో మాట్లాడుతరు. ఎవుసం తెలిసిన కేసీఆర్ రైతులకు ఏం కావాలో చేస్తున్నాడు. కేసీఆర్ ఉంటనే కరెంట్, భూముల జోలికి ఎవ్వరు రారు. కడుపున పెట్టుకుని సాదుకునే సర్కారును మళ్లా గెలిపించుకుంటం.

**- నేరెళ్ల రాజయ్య, రైతు, వెంకట్రావ్‌పల్లి, టేకుమట్ల.**





భూపాలపల్లి రూరల్ : సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు తరలుతున్న సుభాష్‌కాలనీ ప్రజలు



కృష్ణకాలనీ ; 27వ వార్డు జవహర్ నగర్ నుంచి సీఎం సభకు ర్యాలీగా తరలుతున్న ప్రజలు



టేకుమట్ల; సీఎం సభకు బయలుదేరుతున్న బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు



రేగొండ ; సీఎం సభకు వెళ్తున్న వాహనాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న మండలాధ్యక్షుడు రాజేందర్

# సీఎం సభకు జనమే జనం

- **వర్షాన్ని సైతం లెక్కచేయక తరలిన ప్రజలు**
- **హోరెత్తిన జై కేసీఆర్, జై గండ్ర నినాదాలు**
- **గులాబీమయమైన భూపాలపల్లి**

భూపాలపల్లి రూరల్, నవంబర్ 24 : భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు ప్రజలు వర్షాన్ని సైతం లెక్క చేయకుండా తరలి వెళ్లారు. భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణా రెడ్డి గెలుపు కోసం నిర్వహించిన ఈ సభకు మున్సిపాలిటీలోని 17వ వార్డు కౌన్సిలర్ ముంజంపెల్లి మురళీధర్, 16వ వార్డు ఇన్‌చార్జి బైరెడ్డి లక్ష్మారెడ్డి, 29వ వార్డు ఇన్‌చార్జి అల్లూరి కుమార్, 22వ వార్డు అధ్యక్షుడు కట్కోజుల రాజు ఆధ్వర్యంలో వార్డుకు 1000 మందికి పైగా ప్రజలు, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభతో భూపాలపల్లి పట్టణం గులాబీమయమైంది.

**ఆయా వార్డుల నుంచి..**

కృష్ణకాలనీ : భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు మున్సిపాలిటీలోని ఆయా వార్డుల కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ప్రజలు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. 1వ వార్డు నుంచి చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి, 12వ వార్డు నుంచి వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, 27వ వార్డు నుంచి ఫ్లోర్ లీడర్ గండ్ర హరీశ్‌రెడ్డి, 4వ వార్డు నుంచి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్, 2, 3, 6, 7, 8, 11, 13, 14, 18, 21, 23, 24, 25, 26, 30వ వార్డు నుంచి కౌన్సిలర్లు ఆకుదారి మమతారాయమల్లు, పిల్లలమర్రి శారదానారాయణ, ఎడ్ల మౌనికాశ్రీనివాస్, కొక్కుల స్వరూపారాణి, నూనె రాజు, బానోత్ రజితా జుమ్ములాల్, మంగళపెల్లి తిరుపతి, ధార పూలమ్మ, శిరీషా దేవేందర్‌రెడ్డి, జక్కం రవికుమార్, మేకల రజితామల్లేశ్, శిరుప అనిల్, సజ్జనపు స్వామి, పానుగంటి హారికాశ్రీనివాస్, మాడ కమలాలక్ష్మారెడ్డి, 5, 15, 19, 20 28 వార్డుల నుంచి ఇన్‌చార్జిలు పైడిపెల్లి రమేశ్, బండారి రవి, బీబీ చారి, గుమ్మడి భాగ్యలక్ష్మి, రడపాక రమేశ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో సభకు హారయ్యారు. ఈ కార్యక్రమంలో రత్నం సమ్మిరెడ్డి, మాడ హరీశ్‌రెడ్డి, ఆయా వార్డుల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

**టేకుమట్ల నుంచి..**

టేకుమట్ల : భూపాలపల్లిలో శుక్రవారం జరిగిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు మండలంలోని 24 గ్రామాల నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. వెళ్ళిన వారిలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షుడు సట్ల రవి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు, ప్రజలు ఉన్నారు.

**రేగొండ నుంచి..**

రేగొండ : భూపాలపల్లిలో శుక్రవారం జరిగిన సీఎం సభకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు భారీగా తరలివెళ్లారు. మండలంలోని బాగిర్ధిపేట క్రాస్ వద్ద సభకు తరలివెళ్తున్న వాహనాల ర్యాలీని పార్టీ మండలాధ్యక్షుడు అంకం రాజేందర్ జెండా ఊపి వాహనాల ప్రారంభించారు. అలాగే గోరికొత్తపల్లి మండల నుంచి సైతం శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. తరలిన వారిలో మోడెం ఉమేశ్ గౌడ్, మైస భిక్షపతి, సామాల పాపిరెడ్డి, కోలెపాక భిక్షపతి, ఐలి శ్రీధర్‌గౌడ్, కుందూరు విద్యాసాగర్‌రెడ్డి, కేసిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, కుసుంభ రంజిత్ ఉన్నారు.

**గణపురం నుంచి..**

గణపురం : భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సీఎం కేసీఆర్ సభకు మండలంలోని చెల్పూర్ నాయకులు ఆ గ్రామ ఎంపీటీసీ చెన్నూరి రమాదేవీమధూకర్ ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. అలాగే ఆయా గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో సభకు హాజరై విజయవంతం చేశారు.



గణపురం : చెల్పూర్ న్రుంచి సీఎం సభకు వెళ్తున్న ప్రజలు



శాయంపేట : వర్షంలోనూ వాహనాల్లో సీఎం సభకు తరలుతున్న ప్రజలు

**శాయంపేట నుంచి..**

శాయంపేట : భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సీఎం కేసీఆర్ సభకు మండలంలోని గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు వర్షంలోనూ భారీగా తరలివెళ్లారు. ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మండలాధ్యక్షుడు గుంగల మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో జై తెలంగాణ, జై కేసీఆర్, జైజై గండ్ర అంటూ నినాదాలు చేస్తూ సభకు హాజరయ్యారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ నందం, కొప్పుల, పత్తిపాక సర్పంచ్‌లు గోలి మాధురీమహేందర్‌రెడ్డి, చిట్టిరెడ్డి రాజిరెడ్డి, ఎంపీటీసీ మేకల శ్రీనివాస్, వంగాల నారాయణరెడ్డి, దైనంపెల్లి సుమన్, ప్రజాప్రతినిధులు, నాయకులు తరలిన వారిలో ఉన్నారు.



మండల కేంద్రంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

## ప్రభుత్వ పథకాలే గండ్రను గెలిపిస్తాయ్..

రేగొండ, నవంబరు 24 : ప్రభుత్వ పథకాలే బీఆర్ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని గెలిపిస్తాయని ఆ పార్టీ జిల్లా నాయకుడు మోడెం ఉమేశ్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంతో పాటు రావులపల్లె, గడిపల్లె గ్రామాల్లో శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సేవే లక్ష్యంగా నిరంతరం పనిచేయడంతో పాటు జీఎంఆర్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను గండ్ర చేశారన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రచారంలో ఎంపీటీసీ మైస సుమలత, భిక్షపతి, టౌన్ అధ్యక్షుడు కోలెపాక భిక్షపతి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామాల పాపిరెడ్డి, నాయకులు గోగుల అశోక్‌రెడ్డి, గుంటోజు కిషన్, మేకల రాజు, గూటం బుచ్చిరెడ్డి, మందాల జయపాల్‌రెడ్డి, ఎండీ తాజ్, మడగాని సురేశ్, దుంపెటి పోశాలు, మైస బాలయ్య, బాబు, పున్నం కూమార్ పాల్గొన్నారు.

## హోం ఓటింగ్ పూర్తి

శాయంపేట, నవంబర్ 24 : మండలంలో వృద్ధులు, దివ్యాంగులకు నిర్వహించిన హోం ఓటింగ్ ప్రక్రియను శుక్రవారం అధికారులు పూర్తి చేశారు. పెద్దకోడెపాక, గోవిందాపూర్, కొప్పుల, కాట్రపల్లి, సాధన్‌పల్లి, నేరేడుపల్లి, వసంతాపూర్, మైలారం, శాయంపేట, తహారాపూర్, కొత్తగట్టు సింగారం, గట్లకానిపర్తి, సూరంపేట గ్రామాలకు చెందిన 14 మంది తమ ఇంటి వద్దే ఓటేశారు. తహసీల్దార్ సుభాషిణి, ఎంపీడీవో కృష్ణమూర్తి, ప్రిసైడింగ్ అధికారి శ్రీనివాస్, ఏపీవో సమ్మయ్య, ఓపీవో వెంకటేశ్వర్లు ఓటింగ్ ప్రక్రియలో పాల్గొన్నారు. మండలం నుంచి మొత్తం 16 మందికి ఆమోదం తెలుపగా, కాట్రపల్లి, గోవిందాపూర్‌కు చెందిన ఇద్దరు ఓటర్లు చనిపోవడంతో 14 మందే ఓటింగ్‌లో పాల్గొన్నారని, పోలింగ్ బాక్సులను స్టేషన్‌లో భద్రపర్చామని ఎంపీడీవో తెలిపారు.



ఇంటి వద్దే ఓటింగ్ ప్రక్రియను జరుపుతున్న పోలింగ్ అధికారులు

## బీఆర్ఎస్‌లో చేరిక

శాయంపేట, నవంబర్ 24 : మండల మాజీ ఎంపీపీ దైనంపెల్లి స్వరూపాబాబు శుక్రవారం సొంత గూటికి చేరారు. వారం రోజుల క్రితం కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. తిరిగి బీఆర్ఎస్‌లో చేరడంతో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కుసుమ శరత్, దిడ్డి రమేశ్, దైనంపల్లి సుమన్, రాజేందర్, పాపయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛగా ఓటు వేయాలి

శాయంపేట, నవంబర్ 24 : ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేయాలని శాయంపేట సీఐ మల్లేశ్, ఎస్సై దేవేందర్ అన్నారు. మండలంలోని నేరేడుపల్లి , ప్రగతి సింగారం, కొప్పుల గ్రామాల్లో శుక్రవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఓటర్లకు భరోసా కల్పించారు. ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ జవాన్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



ఎస్పీ కిరణ్‌తో మాట్లాడుతున్న ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా

## సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకోవాలి

భూపాలపల్లి రూరల్, నవంబర్ 24 : ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. శుక్రవారం భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 7, పోలీస్ సిబ్బంది కోసం జిల్లా పోలీస్ కార్యాలయంలో 1 పోస్టల్ బ్యాలెట్ బూత్‌ను ఏర్పాటు చేశామన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో 656 మంది, ఇతర నియోజకవర్గాల నుంచి 2,488 మంది, ఫారం 12 సమర్పించిన సిబ్బంది ఈ నెల 26, 27 తేదీల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భూపాలపల్లి ఆర్వో రమాదేవి, సీపీవో సామ్యూల్, డీఎఫ్‌వో అవినాష్, డీపీవో ఆశాలత, తహసీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.